క్లుప్తంగా

వైభవంగా గరుడ సేవ



గరుడ సేవలో పాల్గొన్న భక్తులు

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం నిత్యార్చన, విశేష హోమం, బలిహరణం, స్వామివారి కల్యాణం, అనంతరం స్వామివారికి గరుడసేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



పూజలు చేస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పురోహితులు రాయపోలు బాబులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్, గుర్వమ్మ, గురవయ్య, నరేష్, సైదులు, అంజయ్య, కాశయ్య, ప్రవీణ్, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ నాయకులకు సన్మానం



సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చిలుకూరు : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతిని పురస్కరించుకొని సోమవారం చిలుకూరులో బీజేపీ మండల సీనియర్ నాయకులు, న్యాయవాది కొల్లు నర్సయ్య, కొడారు సుదర్శన్, బాలుబోయిన వెంకటిని సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యల్లయ్య, శ్రీను, రాంబాబు, నవీన్, వీరబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో శ్రీకోదండ రామస్వామి భక్తజన బృందానికి ఆలోచన ఫౌండేషన్ తరఫున చైర్మన్ ములుగూరి నాగరాజు చీరలు, టవల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామపెద్దలు చింతరెడ్డి సైదిరెడ్డి, సారెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకట్రాం నరసయ్య, గోవింద్, ఎల్లయ్య, అనిత, రాజ్యలక్ష్మి, ధనమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం శ్రీనివాసరావు

కోదాడ : వేసవి దృష్ట్యా ప్రయాణికుల కోసం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో కోదాడకు చెందిన శ్రీసత్యసాయి సేవా సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణికుల కోసం ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, సేవాసమితి సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం మానసిక వికాసం- విద్యార్థుల భవితవ్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మానసిక నిపుణురాలు డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి, సమస్యలను ఎలా అధిగమించాలి, మానసిక స్థైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలని అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జె.ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. పరీక్షలు అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తు బాగుంటుందని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ కందుల శివకృష్ణ, విష్ణువర్ధన్, శైలజ, శాంతిప్రియ, దామ్లా, మల్లికార్జున్‌రెడ్డి, అనిల్, రమేష్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఆదర్శం.. పెన్షన్‌దారుల సంకల్పం

పోస్టాఫీస్‌కు సొంత భవనం నిర్మించిన పెన్షన్‌దారులు

- అద్దె గదిలో ఇన్నాళ్లు తిప్పలు
- పెన్షన్ నుంచి తోచిన సాయం చేసి ఐక్యతతో భవన నిర్మాణం
- అన్ని సౌకర్యాల కల్పన
- వృద్ధులకు తొలగిన ఇబ్బందులు



పెన్షన్‌దారులు పింఛన్ నగదుతో నిర్మించిన పోస్టాఫీస్ భవనం

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో పెన్షన్‌దారులంతా ఐక్యతతో సొంత పోస్టాఫీస్ భవనాన్ని నిర్మించుకున్నారు. ప్రతి నెల పెన్షన్ తీసుకోవడానికి వెళ్తూ ఇరుకుగా ఉన్న పోస్టాఫీస్ అద్దె గదిలో ఇబ్బంది పడిన పెన్షన్‌దారులు లక్ష రూపాయలతో సొంత భవనం నిర్మించి ఆదర్శంగా నిలిచారు. జెర్రిపోతులగూడెంతో పాటు దాని ఆవాస గ్రామం అయిన సీతారాంతండాకు చెందిన పెన్షన్‌దారులకు ప్రతినెల గ్రామ పంచాయతీ దగ్గరలో గల పోస్టాఫీస్ వద్ద పెన్షన్లు ఇస్తారు. రెండు గ్రామాల్లో మొత్తం 475 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. అయితే గత కొన్నేళ్లుగా అద్దె గదిలోనే పోస్టాఫీస్ నిర్వహిస్తున్నారు. గది ఇరుకుగా ఉండడంతో వృద్ధులు గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వస్తుంది. ఎండ తీవ్రతకు వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కావున నూతన భవనం నిర్మించాలని పలుమార్లు అధికారులకు వారు విన్నవించారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో పెన్షన్ తీసుకునే వృద్ధులు, మహిళలు పోస్టాఫీస్‌కు సొంత భవనం నిర్మించాలని సంకల్పించారు. ఈ విషయమై గ్రామ పెద్దలతో మాట్లాడారు. పెన్షన్‌లో నుంచి తమకు చేతనైనంత డబ్బులు ఇస్తామని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకొని ఎట్టకేలకు జీపీ భవనానికి ఆనుకొని లక్ష రూపాయలతో భవనం నిర్మించారు. ఒక గది, వరండా, నీటి వసతి, టాయిలెట్స్, ఫ్యాన్లు, బెంచీలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక నుంచి ఆ నూతన భవనంలోనే పెన్షన్‌దారులు పింఛన్లు అందుకోన్నారు. వారికి ఇన్నాళ్లు పడిన ఇబ్బందులు తొలగనున్నాయి.

పెన్షన్‌తో భవనం నిర్మించాం



గ్రామంలో పోస్టాఫీస్‌కు సొంత భవనం లేకపోవడంతో గత కొన్నేళ్లుగా ఇరుకు గదిలో గంటల తరబడి ఎండకు లైన్‌లో నిలబడి పెన్షన్లు తీసుకున్నాం. ప్రతి నెల నాలాంటి వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పెన్షన్‌దారులంతా కలిసి తమకు చేతనైనంత డబ్బులు ఇవ్వడంతో పోస్టాఫీస్‌కు సొంత భవనం నిర్మించాం. – పగిడిపర్తి వెంకన్న, పెన్షన్‌దారుడు, జెర్రిపోతులగూడెం

అందరి సహకారంతో..



పెన్షన్‌దారుల సహకారంతో పోస్టాఫీస్‌కు నూతన భవనం నిర్మించాం. పెన్షన్‌దారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా భవనంలో అన్ని వసతులు కల్పించాం. ఫ్యాన్లు, మంచినీటి వసతి, కూర్చోడానికి బెంచీలు ఏర్పాటు చేశాం. – రెడ్డిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి, జెర్రిపోతులగూడెం

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, తదితరులు

కోదాడ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. సోమవారం కోదాడలోని ఆయన నివాసంలో జరిగిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పంట పొలాలు ఎండుతుంటే నీటిపారుదల శాఖ మంత్రి గాలి మోటార్‌లో తిరుగుతూ కాలం గడుపుతున్నాడని విమర్శించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌కె. నయీం, సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యం, శీలం సైదులు, నర్సిరెడ్డి, తొగరు రమేష్, చింతా కవిత, శివాజీ, జానకిరామాచారి, మేదర లలిత తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సమస్య రాకుండా చూస్తాం



బేతవోలులో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఈ వెంకటకృష్ణయ్య

చిలుకూరు : వేసవిలో కరెంట్ సమస్య రాకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ట్రాన్స్‌కో హుజూర్‌నగర్ డీఈ వెంకటకృష్ణయ్య తెలిపారు. సోమవారం చిలుకూరు మండలంలోని బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో విద్యుత్ లోటఓల్టేజీ సమస్య రాకుండా విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయడంతో పాటు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో 3 ఫేజ్ లైన్, సింగిల్ ఫేజ్ లైన్ వేరు చేసినట్లు తెలిపారు. అవసరం ఉన్న చోట నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు, సబ్ ఇంజనీర్ పరుశురాములు, ఎస్ఎల్ఐ విజయ్‌కుమార్, ఎల్ఐ ధర్మారావు, లైన్‌మెన్లు బాబురావు, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మాల మహానాడు బలోపేతానికి కృషిచేయాలి



మాల మహానాడు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాతీయ అధ్యక్షుడు రవి

నడిగూడెం : మాల మహానాడు బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మాల మహానాడు కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నడిగూడెం మండల మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము రమేష్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నోసిన లావణ్య, ఉపాధ్యక్షుడిగా కామళ్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాసరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా బూరుగడ్డ థామస్, కోశాధికారిగా కొమ్ము కిరణ్, గౌరవ అధ్యక్షుడిగా పసుపులేటి మల్లికార్జున్, సభ్యులతో పాటు కోదాడ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడిగా గుజ్జ ఆంజనేయులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోదాడ, నడిగూడెం మండలాల నాయకులు నాగేశ్వరరావు, పిడతల వెంకటేశ్వర్లు, పప్పుల వీరబాబు, దార జేజిబాబు పప్పుల విజయ్, పప్పుల నర్సయ్య, రెడ్డిమళ్ల బాబు, సందీప్, పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ‘శ్రీచైతన్య’ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

నేరేడుచర్ల : ఇండియన్ నేషనల్ సెర్ప్ టాలెంట్ టెస్ట్‌లో నేరేడుచర్ల పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన 78 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు తెలిపారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీ విద్య, డీజీఎం సుధాకర్, సుజాత, కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, డీఎస్ విజయకృష్ణ, ఒలింపియాడ్ ఇన్‌చార్జ్ నరేష్, నళిని, ఉపాధ్యాయులు అభినందించారు.

ఏడు నెలలుగా అంత్యక్రియలకు తిప్పలు



వరద తాకిడికి కొట్టుకుపోయిన వైకుంఠధామం

కోదాడరూరల్ : గత ఏడాది వచ్చిన వరద తాకిడికి కోదాడ మండలంలోని రెడ్లకుంటలో గల వైకుంఠధామం పూర్తిగా దిబ్బతిన్నది. దీంతో అక్కడ అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు వీలులేకుండా పోయింది. అయితే రెడ్లకుంటలో పాలేరువాగు సమీపంలో వైకుంఠధామాన్ని అన్ని వసతులతో నిర్మించారు. గత ఏడాది ఆగస్టు 31 రాత్రి కోదాడ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ఎగువ నుంచి భారీ వరద వచ్చి పాలేరు రిజర్వాయర్ నిండింది. రిజర్వాయర్ గేట్లు తెరవడం, పాలేరు వాగులో వరద నీరు ఉధృతంగా ప్రవహించి రెడ్లకుంట గ్రామంలోకి చేరింది. దీంతో వాగు సమీపంలో నిర్మించిన వైకుంఠధామం వరద ఉధృతికి కొట్టుకుపోయి ఉపయోగం లేకుండా అయింది. దీంతో గ్రామంలో చనిపోయిన వారి అంత్యక్రియలను గ్రామస్తులు వాగు ఒడ్డున నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. వైకుంఠధామం కొట్టుకుపోయి ఏడు నెలలవుతున్నా నేటికీ అధికారులు దానిని పునర్నిర్మించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నూతన వైకుంఠధామాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

హుజూర్‌నగర్ : పట్టణంలోని కోదాడ రోడ్డులో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కోడి పార్వతమ్మ రూ.10 వేల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ పాలిశెట్టి వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా పార్వతమ్మను ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

నడిగూడెం : రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆరబోయొద్దని స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తుండడంతో వాహనదారులు గమనించక ప్రమాదాలు జరిగే అవకాశముందని తెలిపారు. రైతులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని 14వ వార్డులో అనారోగ్యంతో ఉన్న బి.వెంకయ్యకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ బాధితుడికి అందజేశారు. నాయకులు కోలపుడి యోహాన్, రామకృష్ణ, సైదులు, కాంతయ్య, అశోక్, ప్రవీణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

మునగాల : ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వర్తిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రావాల్సిన పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల లింగయ్య కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్‌కు ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు సకాలంలో అందక ఫీల్డ్ అసిస్టెంట్లకు కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు దొడ్డారపు నాగేశ్వరరావు, నంద్యాల శ్రీను, గంగుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

‘కల్యాణలక్ష్మి’ని సద్వినియోగం చేసుకోవాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ : లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : కల్యాణలక్ష్మి పథకాన్ని పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నలమాద పద్మావతి కోరారు. సోమవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 470 మంది లబ్ధిదారులకు ఆమె కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతగిరి మండలానికి చెందిన 62 మందికి, చిలుకూరు 60, కోదాడ 202, మునగాల 92, నడిగూడెం మండలానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు 4 కోట్ల, 70 లక్షల, 54 వేల 520 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, కోదాడ మార్కెట్ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివా స్‌రెడ్డి, బాబు నాయక్, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతకు ఎమ్మెల్యే పరామర్శ



సైదిరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ముస్కుల సైదిరెడ్డిపై మూడు రోజుల క్రితం హత్యాయత్నం జరగడంతో సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావు వేర్వేరుగా వెళ్లి సైదిరెడ్డిని పరామర్శించారు. హత్యాయత్నం ఏ విధంగా జరిగిందో సైదిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తనను హత్య చేసేందుకు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ స్టార్టర్ బాక్స్‌కు విద్యుత్ వైర్ కలిపారని సైదిరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. తృటిలో పెనుప్రమాదం తప్పిందని చెప్పారు. తనకు రాజకీయంగా కక్షలు లేవని, ఎవరు ఇంతటి దురాగతానికి పాల్పడ్డారో అర్థం కావడం లేదని తెలిపారు. తనపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకునేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బోళ్ల వెంకటరెడ్డి, పందిరి శ్రీనివాసరెడ్డి, పనస నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదామ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చిలుకూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, తహసీల్దార్



హుజూర్‌నగర్‌రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రాధాకృష్ణ

చిలుకూరు : మండలంలోని బేతవోలులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డితో కలిసి తహసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వింటాకు మద్దతు ధర రూ. 2820 తో పాటు బోనస్ కూడా అందుతుందని తెలిపారు. ఆర్ఐ మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, ఏఓ శ్రీధర్, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, ఏఈఓ చంద్రశేఖర్, సీఈవో పాషా, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించారు. ఆర్ఐ శ్వేత, ఏపీఎం నర్సయ్య, ఏఈఓ శిరీష, సంఘం బంధం సభ్యులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేమశాతం 17కు తక్కువ వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని రైతులను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, చెక్కెర వీరారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

కోదాడరూరల్ : ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి ఆదివాసిల హననాన్ని ఆపాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని అన్నారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా సోమవారం కోదాడ పట్టణంలోని లాల్‌బంగ్లాలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసిల హత్యాకాండకు పాల్పడుతుందన్నారు. ఎన్‌కౌంటర్ పేరిట వందలాది మందిని హత్య చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసిలను అంతమొందించి అక్కడ ఉన్న ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకే ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నారన్నారు. అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దొడ్డా వెంకటయ్య, రామారావు, ఊయ్యాల నర్సయ్య, కోటయ్య, స్వామి, మస్తాన్, పాపిరెడ్డి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

కోర్టుకు మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి గైర్హాజరు

- తదుపరి విచారణ ఈ నెల 16కు వాయిదా
- హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సమయంలో సైదిరెడ్డిపై కేసు

సిటీ కోర్టులు : హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సమయంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిపై పోలీసులు నమోదు చేసిన కేసు విచారణ సోమవారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. ఈ విచారణకు సైదిరెడ్డి గైర్హాజరయ్యారు. 2019లో జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిమిత్తం 300 మందికి పర్మిషన్ ఇవ్వాలని అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి 2019 అక్టోబర్ 2న పోలీసులను కోరారు. దీంతో పోలీసులు పర్మిషన్ ఇచ్చారు. అయితే అక్టోబర్ 4న సాయంత్రం చేపట్టిన రోడ్‌షోలో సమారు 5వేల మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారని, రోడ్‌షో కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారని, అంతేకాకుండా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని సైదిరెడ్డిపై 341, 186 ఐపీసీ, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. రెండు పెద్ద డీజేలు, 15 మైకులు, 80 వాహనాలతో రోడ్‌షో చేశారని, పోలీస్ యాక్ట్ అమలులో ఉండగా ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగించారని పలువురి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు గత విచారణలోనే సైదిరెడ్డి వాగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకుంది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 16కు వాయిదా వేసింది.

బీమాను రూ.10 లక్షలకు పెంచాలి



మహాసభలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మునగాల : సంక్షేమ బోర్డులో ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కోరారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఆరవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిర్మాణ రంగ కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.పది లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎదుర్కొన్నారు. మహాసభలో ఏఐటీయూసీ మండల నాయకుడు జక్కుల వీరశేఖర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు షేక్ లతీఫ్, ఏఐటీయూసి మండల నాయకులు సారెడ్డి రాఘవ రెడ్డి, మహేష్, కరుణాకర్, నాగుల మహేష్, కరుణాకర్, నాగరాజు, సతీష్ పాల్గొన్నారు.

ముందస్తుగా దున్ని.. సారవంతంగా మార్చి



కందిబండలో ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతున్న రైతు

మేళ్లచెరువు : ఆయకట్టులో యాసంగి సీజన్‌లో సాగు చేసిన వరి పంటను పలు చోట్ల చైన్ మిషన్‌తో కోయించడంతో పొలంలో గాడులు పడ్డాయి. దీంతో పొలాలు దుక్కులు దున్నే సమయంలో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం పొలాల్లో సాగు నీరు వృథాగా పారుతుండడంతో రైతులు ఇప్పుడే భూములను బురదలో దున్నుతున్నారు. గడ్డి, వరి కొయ్యలు భూమిలో కలియదున్నడంతో సేంద్రియ ఎరువుగా మారి నేలలో పోషక విలువలు పెరుగుతాయని, నేల సారవంతం అవుతుందని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ

చిలుకూరు : మండల వ్యాప్తంగా గల ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి మంజూరైన వంట పాత్రలను సోమవారం చిలుకూరు ఎమ్మార్సీలో ఎంఈఓ గురవయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 పాఠశాలలకు వంట పాత్రలు మంజూరైనట్లుగా తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంట పాత్రల సమస్య పరిష్కరమైందని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు కవిత, విజయ నిర్మల, జీహెచ్‌ఎంలు, పీఎస్ పాఠశాల హెచ్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి, బిడ్డ ఆరోగ్యం.. ఆరోగ్యకర సమాజానికి పునాది



మాట్లాడుతున్న మండల వైద్యాధికారి వేణుగోపాల్

హుజూర్‌నగర్‌రూరల్ : తల్లి బిడ్డ ఆరోగ్యం.. ఆరోగ్యకర సమాజానికి పునాది అని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ నూర్జహాన్, సూపర్‌వైజర్ పద్మ, వైద్య సిబ్బంది రామకృష్ణ, అలివేలు, స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండాలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు హెచ్ఎస్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం గుగులోతు నరేందర్ నాయక్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్‌రెడ్డి, కూలీలు వెంకట్రామనాయక్, బాలు నాయక్, నాగరాజు, చందర్‌రావు పాల్గొన్నారు.